మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# కాళీమాత ఉత్సవాల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి

**వెల్దుర్తి, ఆగస్టు11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎం. జలాల్‌పూర్ గ్రామంలో వెలసిన కాళీ మాత గుడి వద్ద ఆదివారం భక్తులు ఘనంగా బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నరు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయం వద్ద కాళీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లాగా ఉండాలని, వర్షాలతో సస్యశ్యామలంగా పాడిపంటలతో రైతులు చల్లగా ఉండాలన్నారు. అనంతరం మండల కేంద్రమైన వెల్దుర్తిలో ప్రకృతి విలేజ్ మార్ట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ అనంతరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రమేష్‌చందర్, పాండు, శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఓపెన్‌లో పది, ఇంటర్ ఒకే సంవత్సరంలో పరీక్ష రాసుకునేందుకు అడ్మిషన్లు ప్రారంభం

**ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి**

**కొల్చారం, ఆగస్టు11 ప్రభాతవార్త:** ఓపెన్‌లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఒకే సంవత్సరంలో పరీక్ష రాసుకునేందుకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మీరు ఏమి చదువు కోలేదా, ఐదవ తరగతి వరకు అయినా చదువుకున్నారా, అయితే డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, ఐదవ తరగతి సర్టిఫికెట్ ఉంటే ఓపెన్ స్కూల్‌లో పదవ తరగతి పరీక్షలు రాసుకునే అవకాశం ఉందన్నారు. పదవ తరగతి పాస్ అయ్యి ఆర్థిక పరిస్థితుల వలన ఇంటర్మీడియట్ చదవలేకపోయారా, అయితే ఇప్పుడు మన రంగంపేట హైస్కూల్‌లో ఈ సంవత్సరంలో ఓపెన్ ఇంటర్ చదువుకునే అవకాశం ఉందన్నారు. అడ్మిషన్ కోసం రంగంపేట 8019894424 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.



సింగూరు ప్రాజెక్టు దృశ్యం

## సింగూరు నీటిపై ఆశలు గల్లంతు

**చౌటకూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:** వర్షాలు సమృద్ధిగా కురియకపోవడంతో సింగూరు ప్రాజెక్టుపై ఆధారపడిన రైతుల ఆశీలు గల్లంతలయ్యేలా ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో అతిపెద్ద ప్రాజెక్టు అయిన సింగూరు ప్రతి సారి ఈ పాటికి పరవల్లు తొక్కేదిఈ సారి వర్షాలు లేక ప్రాజెక్టులోకి నీటి మట్టం పూర్తి స్థాయిలో పడిపోయింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 14.803 టీఎంసిల నీరు నిలువ ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు పేర్కొంటున్నారు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 523.600 మాటర్లకు 29.917 టీఎంసీలు కాగా ఇక హైద్రాబాద్, సికింద్రాబాద్ జంట నగర ప్రజలకు తాగునీటి అవసరాలకు హెచ్‌ఎండబ్ల్యుఎస్ ద్వార 80 క్యూసెక్కులు, మిషన్ భగీరథ పథకం ద్వార తాగునీటి అవసరాలకు 70 క్యూసెక్కులు, ఆవిరిగా 210 క్యూసెక్కులు నమోదయ్యాయి. ఇన్ ఫ్లో 391 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 391 క్యూసెక్కులు నమదయిందని అధికారులు అంటున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఎడమ కాలువ ద్వారా లక్షల ఎకరాలకు సాగు నీటిని ఈ సారి అందించలేమని అధికారులు చేతులెత్తేస్తున్నారు. ప్రాజెక్టును నమ్ముకుని పంటలు సాగు చేసిన రైతుల కంట్లో కన్నీళ్లు తిరిగాడుతున్నాయి. అప్పులు చేసి పంటలను సాగు చేసిన తమ పరిస్థితి ఏమిటని అన్నదాలు ప్రశ్నించుకుంటున్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించండి

**-మంత్రికి వినతి పత్రం అందించిన కార్పోరేటర్ పుష్ప నగేష్**



రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహాను సన్మానిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహాను రామచంద్రాపురం డివిజన్ కార్పోరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ వినతి చేశారు. ఆదివారం హైద్రాబాద్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహాను కార్పోరేటర్ మర్యాద పూర్వకంగ కలుసుకుని శాలువాతో సత్కరించి అభివృద్ధి పనుల కొరకు 5.50 కోట్ల రూపాయ అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్య నివారణకు చేసిన ప్రతిపాదన ప్రతులను మంత్రికి కార్పోరేటర్ అందచేశారు. వినతి పత్రం అందుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డికి మంత్రి ఫోన్ చేసి నిధులను మంజూరు చేసేలా చూడాలని సూచించినట్లు కార్పోరేటర్ తెలిపారు. డివిజన్‌లో పర్యటించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కార్పోరేటర్ మంత్రిని ఆహ్వానించగా త్వరలోనే పర్యటన ఖారారు చేస్తానని భరోసా ఇచ్చినట్లు కార్పోరేటర్ వివరించారు.

## ఏడుపాయలకు పోటెత్తిన భక్తజనం



**పాపన్నపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. శ్రావణ మాసం ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు అమ్మవారి నామస్మరణతో మారోమ్రోగింది. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడిబియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ కృష్ణప్రసాద్, ఆలయ సిబ్బంది రవివీర్‌కుమార్, సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, తోట నరసింహులు, వరుణాచారి, భత్తిని రాజు, శ్రీకాంత్‌లు తగు ఏర్పాటు చేశారు. ఆలయ వేద పండితు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందో నిఘా ఏర్పాటు చేశారు.



భక్తుల పూజలు అందుకుంటున్న వనదుర్గా భవాని మాత, దర్శనానికి బారుల తీరిన భక్తులు

# రంగనాయకసాగర్ సిద్దిపేట రైతులకు గొప్ప వరం

## మూడు టిఎంసిల పూర్తి సామర్థ్యం నీటిని నింపాలి :ఎమ్మెలే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గంలోని రంగనాయక సాగర్‌లో ఇటీవల మిడ్ మానేరు ద్వారా నీటి పంపింగ్ జరిగిందని.. రిజర్వాయర్‌లోని నీటిని కాలువలకు వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈ గోపాలకృష్ణతో హరీష్‌రావు ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం రంగనాయకసాగర్‌లో 2.3 నీరు ఉందని 3 టిఎంసిల పూర్తి సామర్థ్యం నీటిని నింపాలన్నారు. రిజర్వాయర్‌ల నుంచి కాలువలకు నీటిని విడుదల చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే కెనాల్స్‌లలో మట్టి,పిచ్చిగడ్డి, తుంగ పేరుకపోయిందని వెంటనే తొలిగించా లన్నారు. త్వరగా కాలువల్లోకి నీటిని విడుదల చేసి సాగుకు నీటిని అందించాలన్నారు.

### రంగనాయకసాగర్‌లోకి నీటి పంపింగ్

చిన్నకోడూరు మండల చంద్లాపూర్ శివారులోని రంగనాయకసాగర్‌లో నీటి పంపింగ్ చేయడంతో సాగర్‌ను మాజీవ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సందర్శించారు. రంగనాయకసాగర్‌లోని జలదృశ్యాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సిద్దిపేట నియోజకవర్గానికి గొప్ప వరంన రంగనాయకసాగర్ అన్నారు. కాలువల్లోకి వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు, పూజల చిన్నా, రాధాకృష్ణ శర్మ తదితరులు ఉన్నారు.



రంగనాయకసాగర్‌లోని జలదృశ్యాన్ని పరిశీలిస్తున్న హరీష్‌రావు



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

## బంగ్లాదేశ్‌లోని హిందువులకు రక్షణ కల్పించాలి

**బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్**

**కొల్చారం, ఆగస్టు11 ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మరణ కాండకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లోని హిందువులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఆదివారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ఏడుపాయల జంక్షన్ వద్ద బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్య ఉద్యమాకులకు 30 శాతం రిజర్వేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ ప్రారంభమైన ప్రభుత్వ వ్యతిరేక నిరసనకు స్వయంగా సుప్రీంకోర్టు ఈ రిజర్వేషన్లను రద్దు చేయాలని తీర్పు చెప్పినప్పటికీ కూడా నిరసన కారులు వాంటెడ్‌గా హిందువులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను, ఆస్తులను, హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తూ చేస్తున్న మరణకాండను ఇప్పటికైనా ఆపాలని, లేకుంటే భారతదేశం ద్వారా బంగ్లాదేశ్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, గణపతి, అంసాన్‌పల్లి అంజాగౌడ్, ఏంచర్ల శేఖర్ యాదవ్, మంద మహేష్, సాయిని యాదగిరి, చౌరిగారి భాస్కర్, పులబోయిన ప్రదీప్, పట్నం మహేష్, శ్రీకాంత్, పవన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సగరులు రాజకీయంగా చైతన్యవంతం కావాలి

**సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్**

**పాపన్నపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త :** సగరులు రాజకీయంగా ఎదిగేందుకు స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా చైతన్యం కావాల్సిన అవసరం ఉందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నిలలో సగరుల చైతన్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఆదివారం నాడు మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ మాత ఆలయ సమీపంలో జరిగిన జిల్లా సగర సంఘం ఎన్నికల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన సగరులను ఉద్దేశించి శేఖర్ సగర మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలలో సగరుల చైతన్యాన్ని ప్రదర్శించి రాజకీయంగా ఎదగాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు సముచిత స్థానం కల్పించే రాజకీయ పార్టీలను ఆదరిస్తామని, సగరులను రాజకీయంగా విస్మరించే రాజకీయ పార్టీలను ఓడించడానికి ఏకమవుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగరులను మరింత చైతన్యవంతులను చేసే క్రమంలో అన్ని జిల్లాలలో పాలకవర్గాలను నూతనంగా ఏర్పాటు చేసి సంఘాన్ని పటిష్టపరిచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గ మాతను దర్శించుకున్న శేఖర్ సగర అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాత్రేయ సగర, కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, రాష్ట్ర సగర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, రాష్ట్ర నాయకులు రవీందర్ సగర, మాజీ జిల్లా అధ్యక్షులు ఓంకార్ సగరతో పాటు జిల్లాలోని దాదాపు 60 గ్రామాల నుంచి వచ్చిన సగర సంఘం ప్రతినిదులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పరి శేఖర్‌సగర

### జిల్లా సగర సంఘం నూతన కమిటీ....:

రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర సమక్షంలో మెదక్ జిల్లా సగర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షులుగా సందిల సాయిలు సగర (అప్పాజిపల్లి), ప్రధాన కార్యదర్శిగా మర్కు నగేష్ సగర (రామాయంపేట), కోశాధికారిగా ద్యాప బాలకిషన్ సగర (అంబాజిపేట)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంతేకాకుండా జిల్లా యువజన సంఘం కార్యవర్గంలో జిల్లా అధ్యక్షులుగా ఉప్పరి శ్రీనివాస్ సగర, ప్రధాన కార్యదర్శిగా వగ్గు శ్రీకాంత్ సగర, కోశాధికారిగా ఉప్పరి సాయిలు సగరలు నియమితులయ్యారు. పూర్తి కార్యవర్గాన్ని అతి త్వరలో నియామకం చేస్తామని వారు తెలిపారు.

# తెలంగాణ తొలి దశ పోరాట వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ

**కొత్తపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ**



చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన దృశ్యం

**గుమ్మడిదల, ఆగస్టు11 ప్రభాతవార్త:** తెలంగాణ తొలి దశ పోరాట వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషదాకయమని రజక సంఘం మండల అధ్యక్షులు మామిండ్ల వీరేష్ అన్నారు. ఆదివారం గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో వీర వనిత విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మండల నాయకులు రాష్ట్ర రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొని వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిషలు తొలిదశ పోరాటం వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. గ్రామాలలో స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ ఆమె విగ్రహం ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషధాయకమన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో ఎక్కడ తప్పు జరిగిన తనదైన శైలిలో స్పందించి సమస్యల పరిష్కార దిశగా పని చేయాలని తెలిపారు. ఈ విగ్రహ ఆవిష్కరణకు మండల, రాష్ట్ర నాయకులు హాజరైనందుకు పేరుపేరునా ఉద్యమాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం అధ్యక్షులు కిష్టంగారి జీతయ్య, గణేష్, గ్రామ రజక సంఘం అధ్యక్షులు మామిండ్ల మురళి, ప్రధాన కార్యదర్శి మామిండ్ల పెద్దకృష్ణ, మామిండ్ల దుర్గేష్, గ్రామ రజకులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతి నక్షత్ర ఉత్సవం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో నరసింహ స్వామి జన్మ నక్షత్ర స్వాతి నక్షత్ర ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రం అయినా స్వాతి నక్షత్రం రోజున ప్రతి నెలా పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ్మస్వామి క్షేత్రంలో సుదర్శన నరసింహ హోమం, స్వామి వారికి పంచ కళష అభిషేకం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం శ్రావణాసం ఉత్సవం ఘనంగా నిర్వహించారు. దేవాలయ వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్యులు, పొడిచేటి శ్రీనివాసాచార్యులు,రామకృష్ణచార్యులు,సాయి కృష్ణ, కలకుంట్ల నచికేత్‌ల ఆధ్వర్యంలో ఉత్సవం నిర్వహించారు.స్వయంభూలక్ష్మీ నరసింహ స్వామికి పంచామృతాలతో వేద మంత్రాల మధ్య పంచ కళశ అభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో సుదర్శన నారసింహ హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవంలో మాజీ సర్పంచ్ పల్లె నరేష్‌గౌడ్,దేవస్థాన మాజీ డైరెక్టర్ కోడూరి శ్రీనివాస్, గ్రామ యువకులు,సిద్దిపేట సంతోషిమాత దేవాలయ డైరెక్టర్ గాదగోని సత్యంగౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హైవేపై బైక్ బోల్తా-ఒకరి మృతి

**చౌటకూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం బోల్లా పడ్డ సంఘటలో ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... అల్లాదుర్గం మండలానికి చెందిన దిగవత్ శంకర్ (45) సంగారెడ్డి నుంచి అల్లాదుర్గం వైపు వస్తుండగా చౌటకూరు గ్రామ శివారులోకి రాగానే ద్విచక్ర వాహనంల అదుపు తప్పి బోల్తా పడిందన్నారు. విషయం తెలుసుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాద్రు దిగవత్ శంకర్‌ను సంగారడ్డిలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా మెరుగైన చికిత్స కొరకు హైద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి రెఫర్ చేయడంత హైద్రాబాద్‌కు తరలిస్తున్న క్రమంలో మార్గ మద్యలో తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడి కుటుంబీలకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ పాటిల్ క్రాంతి శవానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఇండ్లు కోల్పోయిన బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది నియోజకవర్గ ఇంచార్జి : హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 11,ప్రభాతవార్త :**

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడకలో పున:నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోయి బావుల వద్ద నివాసం ఉంటున్న బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు.ఆదివారం ఆయన చింతమడక గ్రామంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా4 ఆయన మాట్లాడుతూ ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇండ్లు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామ పున:నిర్మాణంలో భాగంగా ఇండ్లు రాని వారు అధైర్యపడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరు చేస్తామని ఆందోళన చెందొద్దన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజిరెడ్డి, కిషన్, వనజ, సత్యనారాయణ,బాబు, చందు, కలీం తదితరులు ఉన్నారు.

## ఆలయాన్ని పట్టించుకోని ఈఓను సస్పెండ్ చేయాలి

**-పలు సంఘాల నాయకుల డిమాండ్**

**పాపన్నపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాలయ వనదుర్గా భవాని మాత ఆలయాన్ని పట్టించుకోని ఆలయ ఈఓను వెంటనే సస్పెండ్ చేయాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆలయ క్షేత్రంలో హుండీలను దొంగలు దొంగిలించుకుపోవడానికి ఆలయ అధికారుల నిర్లక్ష్యం, ఆలయ ఈఓ పర్యవేక్షణ లేకపోవడమే అని భజరంగ్ దళ్ మండల అధ్యక్షులు బోలకృష్ణ ఆరోపించారు. ఆదివారం ఏడుపాయల క్షేత్రంలో భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు విలేఖరులతో మాట్లాడుతూ ఆలయంలో హుండీలను దొంగలు ఎత్తుకెళ్లినా ఆలయ ఈఓ ఆలయానికి చేరుకోకపోవడం ఈఓ పనితీరును తేటతెల్లం చేస్తోందని విచారం వ్యక్తం చేశారు. ఆలయంలో పలు మార్లు జరిగిన దోపిడీలను పోలీసులు ఛేధించారు కాని ఆలయ అధికారులు చోరీలు జరగకుండా భద్రత ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ అధికారుల ఇండ్లలో దొంగతనాలు జరిగితే ఇలానే గమ్మున ఉంటారా అని వారు ప్రశ్నించారు. ఆలయం నుంచి కోట్లలో ఆదాయం ఉన్నా భద్రత ఏర్పాట్లలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం పట్ల భక్తులు పలు అనుమానాలను వ్యక్తిం చేస్తున్నారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఇంచార్జి ఈఓను సస్పెండ్ చేసి ఆలయానికి రెగ్యూలర్ ఈఓను నియమించి భక్తుల మన్ననలు పొందాలని ఆయా సంఘాల నాయకులు చరణ్, దుర్గా ప్రసాద్, శివ, ప్రసాద్, ప్రదీప్, రమేష్, హితువు పలికారు.

## పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**-3 పాఠశాలలకు త్వరలో కంప్యూటర్లు, ప్రత్యేక శిక్షణ**

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థు లకు మెరుగైన శిక్షణ అందించాలన్న లక్ష్యంతో హైద్రాబాద్‌కు చెందిన బెస్ట్ చైల్డ్ స్వచ్ఛంధ సంస్థ బాధ్యులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి 3 ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. త్వరలోనే మూడు పాఠశాలలకు కంప్యూటర్లు అందించి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ తన పదవి కాలంలో నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యను రాష్ట్ర స్థాయిలో మొదటి వరుసలతో ఉండేలా కృషి చేస్తానన్నారు. బెస్ట్ చైల్డ్ సంస్థతో తన ప్రక్రీ ప్రారంభం అయిందని, మరిన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిసి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటానన్నారు.బెస్ట్ చైల్డ్ సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

## గరువన్నపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**కొమురవెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గురువన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013-14 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సమ్మేళనంలో భాగంగా 10 యేండ్ల తర్వాత పూర్వ విద్యార్తులు ఒకే చోట కలిశారు. అనాడు పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. విద్యబుద్దులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, బాలకిషన్,రాజు, శ్రీకాంత్, గౌరీశంకర్, పూర్వ విద్యార్థులు సంజు,అఖిల్,నాగరాజు,హరికిషన్,రాజు, కుమారస్వాఇ, మనీషా, నిర్మల, లావణ్య,కళ్యాణి, విజయ, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో అమృత్

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మార్కెట్ కమిటి ఎస్సీ వర్గానికి రిజర్వు కావడంతో చైర్మన్ పదవి రేసులో హుక్రానా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అమృత్ ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యన్న తికి అమృత్ పలు సేవలు అందిస్తూ అటు ఎమ్మెల్యే డాక్టర్ సంజీ వరెడ్డి, ఇటు ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్‌లను ప్రసనం చేసుకోవడంతో అమృత్ సఫలీకృతులయ్యారని నియోజకవర్గంలో ప్రచారం సాగుతోంది. అమృత్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటి చైర్మన్ గిరి కోసం తమ వంతు యత్నాలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

## మహారాష్ట్ర నుంచి ఝరాసంగంకు భక్తుల పాదయాత్ర

**న్యాల్‌కల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** పవిత్ర శ్రావణ మాసంలో మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి గత 19 సంవత్సరాలుగా పాదయాత్రగా చేరుకుని స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆనవాయిలో భాగంగా ఆదివా రం మహారాష్ట్రలోని నట్టూర్, కర్ణాటకలోని హనీగావ్‌ల నుంచి పాద యాత్రగా ఝరాసంగంకు వస్తున్న భక్తులకు న్యాల్‌కల్ మండలంలోని అత్నూర్ గ్రామంలో పాదయాత్రీకులకు వ్యవసాయ పొలాల వద్ద గ్రామానికి చెందిన ఫరేఖ్‌బాయి పాటిల్, మారుతి రావు పాటిల్, ఏక్‌నథ్‌రావు పాటి ల్, నర్సింగ్‌రావు పాటిల్‌లు అన్నదాన సౌకర్యం ఏర్పాటు చేయడం సైతం ఆనవాయితీగా వస్తోంది.

## గుండె పోటుతో ఎస్సై కుమార్‌గౌడ్ మృతి

**శంషాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** గుండెపోటుతో ఎస్సై మల్కాపురం కుమార్‌గౌడ్ మృతి చెందాడు. తొండపల్లి గ్రామానికి చెందిన కుమార్‌గౌడ్ గత వారం రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. శనివారం రాత్రి గుండెపోటు రావడంతో ఆయన మృతి చెందారు. 1987 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరిన ఆయన అంచలంచలుగా ఎదుగుతూ 2016లో ఎస్సైగా పదోన్నతి పొందారు. రాజేంద్రనగర్ ఎస్‌ఓటిలో పనిచేస్తున్న ఆయన గతవారం తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వెంటనే ఆయనను నగరంలోని ప్రముఖ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స జరిపిస్తుండగా అతని ఆరోగ్యం మరింత క్షీణించింది. చికిత్స పొందుతూ ఉండగానే గుండెపోటు రావడంతో శనివారం సాయంత్రం మృతి చెందారు. కుమారగౌడ్ మృతి పట్ల పలువురు ప్రముఖులు పోలీస్ అధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

## కుక్కల భారి నుంచి కాపాడండి

### రైతులు అధికారులకు మొర

**తలకొండపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో బైండ్ల నరసింహ తండ్రి చంద్రయ్య అనే రైతుకు చెందిన తన వ్యవసాయ క్షేత్రంలో మేకల దొడ్డిలో మేకలను గొర్రెలను ఉంచారు. శనివారం రాత్రి కుక్కలు దొడ్డిపై దాడి చేసి నాలుగు మేకలను చంపేశాయి. తెల్లవారుజామున రైతు అక్కడికి వెళ్లగా కుక్కలు అతనిపై కూడా దాడి చేయడానికి ప్రయత్నించగా వాటి భారీ నుంచి తప్పించుకున్నాడు. కుక్కల భారీ నుంచి ప్రజలను జంతువులను కాపాడాలని రైతులు దుఖంతో వాపోయాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి గతు చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘటన స్థలాన్ని కాంగ్రెస్ జిల్లాపార్టీ ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి మరియు గ్రామస్తులు సందర్శించి రైతును ఓదార్చారు. కుక్కల బారీ నుంచి రైతులను కాపాడాలని ఈ సందర్భంగా కోరారు.

### గుండెపోటుతో వ్యక్తి మృతి

**తలకొండపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామంలో కటికల కుమార్ (38) ఆదివారం ఉదయం గుండె పోటుతో మృతి చెందాడు. ఇతనికి భార్య సునీత ఒక కుమారుడు ఉన్నారు. వ్యక్తి మృతితో చంద్రధన గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



పట్టణ సీఐకి వినతిపత్రం అందజేసిన బీజేపీ నేతలు, గ్రామస్థులు.

**షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 11, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామ శివారులో అక్రమంగా చర్చి నిర్మాణం చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయ కులు ఎంకనోళ్ల వెంకటేష్, బీజేపీ జిల్లా నేతలు, గ్రామస్థులు తదితరులు కలిసి ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అక్రమంగా చర్చి నిర్మాణం చేపట్టి మతపరమైన ప్రార్ధనలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరామని వారు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో విఠ్యాల నర్సింహ్మా, భజరంగ్‌దళ సభ్యులు గిరి, ప్యాట వంశీ, వినయ్, ఋషికేశ్, శ్రవణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి**

**షాద్‌నగర్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఏఐఎస్‌ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ కోరారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ సోమవారం షాద్‌నగర్ పట్టణంలో ఏఐఎస్‌ఎఫ్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో స్వాతంత్ర్యం రాకముందు 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో ఏర్పడిన మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఏఐఎస్‌ఎఫ్ చరిత్రలో నిలిచిందన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఉద్యమాలు చేపట్టి విద్యార్థుల పక్షాన న్యాయం చేసిన సంఘం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుతున్నట్టు తెలిపారు. ఈ వేడుకలను విజయవంతం చేయాలని పవన్ కోరారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేస్తున్న మండల బిఆర్‌ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి టి.జగదీశ్వర్‌గౌడ్, మాజీ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, మాజీ ఉపసర్పంచు ప్రభాకర్‌రెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త** అలియాబాద్ గ్రామానికి చెందిన ముగ్గురు ఆనారోగ్యంతో ఉండటంతో చికిత్సల నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు అయినట్లు శామీర్‌పేట మండల బిఆర్‌ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి టి.జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి కృషితో సిఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామానికి చెందిన ఎస్.శ్రీనివాస్‌కు 27,500రూపాయలు, సిహెచ్ నాగమణికి 16,500రూపాయలు, ఎన్.చంద్రయ్యకు 48వేల రూపాయలు ఆర్థిక సహాయం సిఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు కావటంతో వారి చెక్కులను మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చేయూతతో మండల బిఆర్‌ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి టి.జగదీశ్వర్‌గౌడ్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డికి జగదీశ్వర్‌గౌడ్ దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.జగదీశ్వర్‌గౌడ్‌తో పాటు మాజీ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, మాజీ ఉపసర్పంచు ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొని చెక్కులను అందజేశారు. దీనిలో పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రూల్స్ అమలుతో ఎంపీఈఓ ప్రమోషన్‌లు ఇవ్వాలి : వేణుగోపాల్

**కొడంగల్, ఆగష్టు 11 ప్రభాతవార్త** సర్వీస్ రూల్స్ అమలు చేసి మండల విద్యాధికారుల పోస్టులు పదోన్నతులు వెంటనే పూర్తి చేసి పర్యవేక్షణను పటిష్టం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హైద్రాబాద్‌లోని కాచిగూడలో జరిగిన ఎస్టీయూ రాష్ట్ర తృతీయ కార్యవర్గ సమావేశంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడారు. మిగిలిన జీహెచ్‌ఎం, జెఎల్ ప్రమోషన్‌లకి అడ్డంకిగా ఉన్న జీఓలను అభయన్స్‌లో పెడుతూ అర్హులైన స్కూల్ అసిస్టెంట్‌లకు జెఎల్ ప్రమోషన్‌లు తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ప్రమోషన్‌లలో బీఈడీ చేసిన ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులకు నష్టం జరిగిందని, ఇందుకుగాను సీనియారిటీ ప్రకారం జీఓ 11,12లను సవరించి బీఈడీ చేసిన ప్రాథమిక ఉపాధ్యాయులకు పిఎస్‌హెచ్‌ఎం ప్రమోషన్‌లు కల్పించాలని, అలాగే సీపీఎస్‌ను రద్దు చేసిన ఓపీఎస్‌ను పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కార్యవర్గ సభ్యులు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

## సమిష్టి ఆలోచనా విధానంతోనే ముందుకు వెళ్దాం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** అందరు కలిసి పార్టీలకు అతీతంగా సమిష్టి ఆలోచనా విధానంతో ముందుకు వెళ్తే సమస్యలు సునాయాసంగా పరిష్కారం అవుతాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, బీష్వ కిష్టయ్య, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడారు. భవిష్యత్ తరాల కోసం అందరు కలిసికట్టుగా ఒకే ఆలోచనతో సమిష్టి నిర్ణయం తీసుకోవాలన్నారు. నష్టపరిహారం విషయంలో కూడా వారి అభ్యర్థనలు విన్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ రాబోయే భవిష్యత్ తరాల కోసం సమైఖ్యంగా కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోడ్డు విస్తరణ చర్చలు దాదాపు అందరినీ ఒప్పించినట్టుగానే తాము భావిస్తున్నట్టు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ అభివృద్ధి కోసం బేషజాలు లేకుండా కృషిచేయడమే ఈ సమస్యలో విజ యమని అన్నారు. ప్రభుత్వ పరంగా ఇంకా ఏమైనా సూచన, సలహాలు ఉంటే వాటిని కూడా అధికారులు చూస్తారని చెప్పారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ వెంకన్న, మాజీ చైర్మన్ విశ్వం, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, మహ్మద్ అలీఖాన్ బాబ ర్, రఘుమారెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, తోకల దామోదర్ రెడ్డి, వీరాంజనేయులు గౌడ్, గజవాడ నర్సింలు, దంగు శ్రీనివాస్ యాదవ్, యాదవాచారి, అందె మోహన్, ముబారక్, లింగారం కృష్ణయ్య, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు స్వీటు అందజేస్తున్న విద్యార్థినులు

**షాద్‌నగర్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ కార్యాలయంలో కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొర్ర రవి కుమార్తెలను ఎమ్మెల్యే శంకర్ సన్మానిం చారు. కొర్ర రవి పెద్ద కుమార్తె ప్రి యాంక నీట్‌లో మెడికల్ సీటు సాధించింది. అదేవిధంగా చిన్న కుమార్తె ప్రతిభ కేరళలోని ఎన్ఐటిలో ఇంజనీరింగ్ సీటు సాధించగా ఎమ్మెల్యే ఇరువురు యువతులను సన్మానించారు. గ్రామాల స్థాయిలో ఉన్న యువతీ యువకులు చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత విద్యల్లో రాణిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. పట్టుదలతో చదువుల్లో రాణించడం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల బోధన ఎంతో ఉపయోగప దుతుందని అన్నారు. భవిష్యత్తులో కష్టపడి మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఎమ్మెల్యే ఇరువురు విద్యార్థి నులను ఆశీర్వదించారు. అదేవిధంగా విద్యార్థినుల తండ్రి కొర్ర రవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి ఉన్నారు.

## రక్తదానం మహాదానం : ప్రిన్సిపల్ ప్రసాద్



**షాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** విరివిగా రక్తదానంలో పాల్గొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడుదామని నాగర్‌గూడ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగర్‌గూడ చైతన్య స్కూల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వారు రక్తాన్ని సేకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరు విరివిగా రక్తదానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2003-2004 ఎస్ఎస్‌సీ బ్యాచ్ చెందిన యువకులు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మద్దూర్ పాండు, రాజశేఖర్, రాఘవేందర్, మేకల శ్రీనివాస్, విక్రమ్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మహిపాల్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, ఆశోక్‌చారి, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులుగా మోహన్‌రెడ్డి

**శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త** శామీర్‌పేట మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులుగా సరసం మోహన్‌రెడ్డి (మాజీ సర్పంచు) నియమి తులయ్యారు. ఆదివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగ మేడ్చల్ మున్సిపాల్టీ బిఆర్‌ఎస్ అధ్యక్షులుగా బాసురడి భాస్కర్‌యాదవ్ నియమితులయ్యారు. వారిని నియమిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ మాజీ సర్పంచు ఎస్.మోహన్‌రెడ్డి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులుగా నియమితులు కావటం చర్చనీయాంశంగ మారింది. గతంలో మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులుగా కొనసాగిన వి.సుదర్శన్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరటంతో శామీర్‌పేట మండల బిఆర్‌ఎస్ అధ్యక్ష పదవి ఖాళీ కావటం జరిగింది. గత కొన్ని నెలల నుంచి మండల బిఆర్‌ఎస్ అధ్యక్ష పదవికి మజీద్‌పూర్ మాజీ సర్పంచు ఎస్.మోహన్‌రెడ్డితో పాటు మండల బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి పి.సతీష్‌రెడ్డి, మాజీ మండల ప్రధానకార్య దర్శి టి.జగదీశ్వర్‌గౌడ్, మండల పార్టీ నాయకులు వంగ వెంకట్‌రెడ్డిలు మండల అధ్యక్ష పదవికి కోసం ప్రయత్నం చేసినప్పటికీ ఎట్టకేలకు మండల బిఆర్‌ఎస్ అధ్యక్ష పదవికి ఎస్.మోహన్‌రెడ్డిని నియమించటంతో బిఆర్‌ఎస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగ మారింది. జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షు లు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సూచనలతో శామీర్‌పేట మండల బిఆర్‌ఎస్ అధ్యక్ష పదవికి ఎస్.మోహన్‌రెడ్డిని ఎంపిక చేసినట్లు సమాచారం.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఎఇ

**శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త** కండ్లకోయ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా దేవరయాంజాల్ పరిధిలోని 11కెవి అంజన్న విద్యుత్ ఫీడర్ పరిధిలో పనుల కారణంగ సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని శామీర్‌పేట విద్యుత్ ఎఇ సురేందర్ పేర్కొన్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంజన్న ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించనున్నందున ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సాయిగీత ఆశ్రమం, గోదాములు, మల్లన్నకాలనీ (శివశివానికాలనీ) విద్యుత్ సరఫరా ఉండదన్నారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5వరకు సాయిగీత ఆశ్రమం నుంచి చిరంజీవి తోటవరకు గోదాముల, వ్యవసాయ కనెక్షన్స్‌కు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

## శ్రీరాఘవేంద్ర స్వామి ఉత్సవాల పోస్టర్ అవిష్కరణ

**కొడంగల్, అగష్టు 11ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని బ్రహ్మణవాడలో కొలువుదీరిన శ్రీరాఘవేంద్రస్వామి వారి ఉత్సవాలు ఈనెల 20,21,22 తేదిల్లో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని శ్రీగురురాఘవేంద్ర సేవా సమితి సభ్యులు అక్కి శ్రీనివాసామూర్తి, లోకూర్తి జయతీర్ధచారీ, కిట్టుస్వామి, లక్ష్మనారాయణజ్యోషిలు తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో ఉత్సవాల పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత 43 సంవ త్సరాలుగా కొనసాగుతున్న స్వామివారి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20న సుప్రభాతం, పూజా కార్యక్రమాలు, పంచామృతాభిషేకం, అష్టోత్తర పారాయణము, తులసి అర్చన, పల్లకిసేవ, భజన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. అలాగే 21న స్వామివారి రథోత్సవం, భజనతో పాటు 22న స్వామివారికి విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు కొనసాగుతాయన్నారు.



భాస్కర్ యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు

## బిఆర్‌ఎస్ అధ్యక్షుడుగా భాస్కర్ యాదవ్ ఎంపిక

**మేడ్చల్, ఆగస్టు 11. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడిగా భాస్కర్ యాదవ్‌ను నియమితులయ్యారు. మేడ్చల్‌కు పట్టనానికి చెందిన అతనిని పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ మేడ్చల్ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీకి భాస్కర్ యాదవ్ చేసిన సేవలను గుర్తించి అదిష్టానం ఆయనకు ఈ పదవిని కట్టబెట్టటం జరిగిందని తెలిపారు. కాగా తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పినందుకు గాను పార్టీ అదిష్టానికి, మాజీ సీఎం కేసీఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మల్లారెడ్డికి, జిల్లా పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజుకు ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపాడు.

## వైద్యం వికటించి బాలుడి మృతి

### ఆసుపత్రి ముందు మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆదివారం ఆర్ఎంపి డాక్టర్ వైద్యం వికటించి ఎనిమిది నెలల బాలుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన ఖానాపూరం మహేష్, ప్రవళిక కుమారుడు ప్రజ్వేల్ (8 నెలలు) ఆనారోగ్యానికి గురయ్యాడు. చికిత్స కోసం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటిలోని ఓప్రైవేటు ఆసుపత్రికి తీసుకవచ్చారు. చిన్నారికి డెంగ్యూ జ్వరం ఉందని ఆసుపత్రిలో ఆడ్మిట్ కావాలని వైద్యులు చెప్పాగా శనివారం ఉదయం ఆసుపత్రిలో చేర్చుకొని వైద్యం చేసినట్లు చెప్పారు. పరిక్షలు చేసి ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉన్నాయని వెంటనే నగరంలో ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పగా ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గం మద్యలో బాలుడు మృతి చెందాడు. శనివారం బాలున్ని ఆసుపత్రిలో చేర్చుకున్న యాజమాన్యం బాలునికి ఏలాంటి పరిక్షలు చేయకుండా నిర్లక్ష్యం వహించి ఆర్ఎంపి డాక్టర్ వైద్యం చేయడం వల్లే చనిపోయాడని కుటుంబసభ్యులు ఆరోపించారు. ఇలాంటి అసుపత్రులపై వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని, ప్రాణాలను బలిగోనే ఆర్హతలేని డాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని మృతుని బందువులు కోరుతున్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు.

## సినీ రంగంలో కృష్ణ, విజయనిర్మల దంపతుల స్వర్ణయుగం

### కృష్ణమహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా అధ్యక్షుడు ఖాదర్‌గోరి



సినీనటుడు నరేష్ దంపతులను సన్మానిస్తున్న ఆల్‌ఇండియా ప్రజాసేన సభ్యులు

**షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 11, (ప్రభాతవార్త) :** చిత్ర పరిశ్రమలో సూపర్ స్టార్ కృష్ణ, విజయనిర్మల దంపతుల యుగం ఒక స్వర్ణ యుగమని అలాంటి రోజులు మళ్లీ రావడం కష్టమని కృష్ణమహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా అధ్యక్షుడు ఎం.డి.ఖాదర్‌గోరి అన్నారు. ఆదివారం ప్రముఖ సీనియర్ నటుడు డాక్టర్ నరేష్ చిలుకూరులోని నరేష్ గార్డెన్స్‌లో కీర్తిశేషులు సూపర్‌స్టార్ కృష్ణ, ఆయన సతీమణి కీర్తిశేషులు విజయనిర్మల విగ్రహావిష్కరణ చేపట్టారు. అదేవిధంగా సినీనటుడు నూతన గృహప్రవేశం చేయడంతో ఆల్ ఇండియా ప్రజాసేన అధ్యక్షుడు ఎం.డి.ఖాదర్‌గోరి ఆధ్వర్యంలో కృష్ణ అభిమానులు వారిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలీవుడు నటుడు జాకీశ్రాఫ్, మరింత మంది నటీనటులు, అభిమానులు మల్లేష్, శ్రీధర్, నల్గొండ నర్సింహ్మా, జంగయ్యాగౌడ్, శ్రీకాంత్, కిరణ్, నరేష్ వీరాభిమాని రమణ తదితరులు పాల్గొన్నారు.

## 15వ తేదీ నుంచి శ్రీవీరభద్రస్వామి విగ్రహా ప్రతిష్ట పూజలు



మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని ఆహ్వానించిన ఆలయ కమిటీ వారు, గ్రామ నాయకులు

**శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త** ఈ నెల 15వ తేదీ నుంచి 17వరకు శామీర్‌పేటలోని శ్రీవీరభద్రస్వామి ఆలయంలో శ్రీవీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయ కమిటీ వారు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం శామీర్‌పేట గ్రామం నుంచి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డిని, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిలను వారి నివాసాలకు వెళ్లి ఆలయ కమిటీ వారు, గ్రామం తరపున గ్రామ నాయకులు కలిసి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి వారిని ఆహ్వానించటం జరిగిందని ఆలయ కమిటీ వారు పేర్కొన్నారు. శ్రీవీరభద్రస్వామి, శివలింగ అమ్మవారు, అంజనేయస్వామి, నవగ్రహ సీతారామ, గణపతి, ధ్వజస్థంభ, నాగమూర్తి నందీశ్వర పలు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని వారు పేర్కొన్నారు. శామీర్‌పేటలోని శ్రీవీరభద్రస్వామి ఆలయం విగ్రహాల ప్రతిష్ట సందర్బంగ ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజుల పాటు విగ్రహాల ప్రతిష్ట సందర్బంగ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించటానికి ఆలయ కమిటీ వారు, గ్రామ నాయకులు పలువురు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ విలాసాగరం అశోక్, కోశాధికారి దూడల వెంకటేశ్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులతో పాటు మాజీ ఎంపిటిసి వి.సుదర్శన్, శామీర్‌పేట సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరక్టర్ వి.భూమిరెడ్డి, గ్రామ నాయకులు దాసరి బాబు, వంగ వెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచు ఎన్.రమేశ్, పలువురు గ్రామ నాయకులు, పాల్గొన్నారు.



ప్రముఖులచే ప్రశంసలందుకుంటున్న రమేష్ చారి, కుమారి మైత్రి

## రంగస్థల నాటకాలు అభివృద్ధి చెందాలి : వడ్ల రమేష్‌చారి

**షాద్‌నగర్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** రంగస్థల నాటకాలు దినదినాభివృద్ధి చెందాలని, కళలు అంతరించకుండా సమాజంలో అందరి సహకారం కావాలని షాద్‌నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు కళాజ్యోతి వడ్ల రమేష్‌చారి తెలిపారు. రాష్ట్రస్థాయి పద్య నాటకములలో భాగంగా కళాజ్యోతి షాద్‌నగర్ బృందం శ్రీరామాంజనేయ యుద్ధం నాటకం నుండి యుద్ధ ఘట్టాన్ని మహబూబ్‌నగర్ మునిసిపల్ టౌన్ హాల్‌లో నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామాంజనేయ యుద్ధం పాలమూరు ప్రజలను ఎంతో ఆకట్టుకుందని ప్రముఖ సీనియర్ కళాకారుడు నాయిని బాగన్న గౌడ్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్నట్టు ప్రభాతవార్తకు తెలిపారు. రామాంజనేయ నాటకంలో శ్రీరాముడు పాత్రలో 8వ తరగతికి చెందిన కుమారి మైత్రి ప్రేక్షకులను ఆకట్టుకుందని తెలిపారు. అదేవిధంగా శ్రీకృష్ణ రాయభారం నుండి శయనదృశ్యం ఘట్టాన్ని మిర్యాలగూడ మిత్రకళా నాట్యమండలిచే ప్రదర్శన కూడా జరిగిందని వివరించారు. ప్రొద్దుటూరు, కడపకు చెందిన వారిచే భీష్మ పౌరాణిక పద్య నాటకాన్ని సంపూర్ణంగా ప్రదర్శించినట్టు వడ్ల రమేష్ చారి తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు



అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన చైర్మన్ బి. కొండల్‌రెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్‌లోని నారపల్లితో పాటు మండలంలోని అంకుశాపూర్, అవుశాపూర్ తదితర గ్రామాల్లో ఆదివారం తెలంగాణ సంస్కతికి సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలు ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులు మైసమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మ, ఈదమ్మ, మహంకాళమ్మ తదితర అమ్మవార్లకు నైవేద్యం వండి భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించి మ్రొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, సుర్వీ రవీందర్ గౌడ్, సుధాలక్ష్మీ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, నాయకులు అబ్బవతి నర్సింహ, సామల బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అవుశాపూర్‌లో జరిగిన బోనాల ఉత్సవాల్లో బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకులు కవాడీ మాధవారెడ్డి, డొంకెని శంకర్ గౌడ్, వామన్ రెడ్డి, కె. సందీప్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, బీజేపీ నాయకులు మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, వై. మశ్చేందర్‌ర రెడ్డి, మాజీ ఎంపీటీసీ కరుణాకర్ తదితరులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.

## ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా వైద్యసేవలు



వైద్యపరీక్షలు నిర్వహించుకుంటున్న కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కతి టౌన్‌షిప్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా రోగులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నగరంలోని ఆపోలో ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు, స్థానిక కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు తెలిపారు. రోగులకు షుగర్, బీపీ, గుండె, ఈసీజీ, ఎముకల తదితర పరీక్షలు నిర్వహించినట్లు అవసరమైనవారికి వైద్యులు మందులు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు.

## అన్నోజిగూడలో గ్రంథాలయ భవంతికి భూమిపూజ



గ్రంథాలయ భవన నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి చేసిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాత వార్త:** మంచి పుస్తకం పఠనం ఆలవాటు చేసుకుంటే మంచి మిత్రుడు ఉన్న అనుభవం వస్తుందని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో దాతల సహకారంలో నిర్మిస్తున్న గ్రంథాలయ భవనానికి చైర్మన్ ఆదివారం కొబ్బరికాయ కొట్టి భూమి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చదవడమే ఆలవాటు లేని ఈ తరం యువతకు స్ఫూర్తిగా నిలిచే గ్రంథాలయం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బాలగోని చిన్న నర్సింహులు గౌడ్, బి. సత్తిరెడ్డి, బిక్కునాయక్, కొంతం శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక సైర్థ్యం పెంపొందిస్తాయి: కౌన్సిలర్

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాత వార్త:** క్రీడలు శారీరక శ్రమతోపాటు మానసిక సైర్థ్యం పెంపొందిస్తుందని మున్సిపల్ కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు అన్నారు. పోచారం మున్సిపల్ సంస్కతి టౌన్‌షిప్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం కాలనీవాసులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఉప్పల్ డెక్లాత్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో చెస్, పరుగు పందెం, కబడ్డీ, టెన్నిస్, క్యారం, వాలీబాల్ తదితర పోటీలను నిర్వహించినట్లు మున్సిపల్ కౌన్సిలర్ హరిప్రసాద్ తెలిపారు. క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు పంపిణీ చేసినట్లు కౌన్సిలర్ తెలిపారు.

### యుఎస్‌ఏ ఎడ్యుకేషన్ ఫెయిర్

హైదరాబాద్ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ అయిన టెక్సాస్ రివ్యూ బంజారాహిల్స్‌లోని హయత్‌ప్లేస్‌లో యుఎస్ఏ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను నిర్వహించింది. యుఎస్ఏలో చదువుకోవాలనే ఆసక్తి కలిగి రాబోయే స్ప్రింగ్ ఇన్‌టెక్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటున్న 500 మందికి పైగా విద్యా ర్థులు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. 35కు పైగా ప్రతిష్టాత్మక యుఎస్ విశ్వవిద్యాలయాల నుంచి ప్రతినిధులు ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో హాజరయ్యారు,

# రాష్ట్ర ప్రభుత్వం నగరాభివృద్ధికి నిధులు కేటాయించాలి

- అత్యధిక ఆదాయం నగరం నుంచే...
- మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం
- పాత పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించాలి
- కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి


కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**మెహిదీపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త :** అభివృద్ధి చెందుతున్న నగరాలలో హైదరాబాద్ మహానగరం ఒకటని, నగరాభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను సైతం కల్పించడం లేదన్నారు. నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్‌లోని ఎస్‌బిఐ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తుకు రూ.35 లక్షల ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన హాల్ ప్రారంభోత్సవానికి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే హైదరాబాద్ అత్యంత ప్రాముఖ్యత కలిగిన నగరమని, వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నగర ప్రజల అవసరాలకు అనుగునంగా మౌలిక వసుతుల కల్పనకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. నగరంనుంచే అత్యధిక ఆదాయం వస్తుందని, నిధుల కెటాయింపులో మాత్రం పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదన్నారు. హైటెక్ సిటీ ప్రాంత అభివృద్ధిపై చూపిస్తున్న శ్రద్ధ పాత నగరంపై గత ప్రభుత్వాలతో పాటు నేటి ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. గత ప్రభుత్వాలు పాత పట్టణాన్ని పట్టించుకోకపోవడంతోనే నేటికి పాతబస్తీ అద్వానంగా ఉందన్నారు. పాతపట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు, అంతర్గతరహదారులు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థ, పార్కుల సుందరీకరణ, మూసీ సుందరీకరణ చేస్తేనే పాతపట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. నగర అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళిక, మాస్టర్ ప్లాన్‌ను రూపిందించి అన్ని ప్రాంతాల్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపి హైదరాబాద్ నగర అభివృద్ధికి అత్యదిక నిధుల కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు గౌతమ్‌రావు, దేవర వంశీ, రాహుల్ చంద్ర, వి.భుజేందర్‌కుమార్, అనీల్‌కుమార్, గంగాధర్, ముఖేష్, రజిణి, సుజాత కాలనీ అధ్యక్షులు శేశగిరిరావు, సెక్రటరీ అనంతరామ్, గోపాల్, విశ్వనాథ్, మిథున్, రమేష్ స్థానికులు ఉన్నారు.

# వర్క్‌ఫ్రమ్ హోమ్ పేరుతో వృద్ధుడి నుంచి రూ.4లక్షలు దోపిడీ

## విశ్రాంత ఉద్యోగుల నుంచి సులువుగా దోచేస్తున్న సైబర్ దొంగలు

**హైదరాబాద్, ఆగస్టు11, ప్రభాతవార్త:** సైబర్ దొంగలు అధికంగా విశ్రాంత ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నారని నగర సైబర్ క్రైమ్ బృందాలు చెబుతు న్నారు. ప్రతి బుధవారం సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నాగానీ, వరుసఘటనలు సంభవిస్తూనే ఉన్నాయంటున్నారు. ఆన్‌లైన్ లో అధిక శాతం నకిలీ ఉద్యోగాలే ఉంటాయని, అందులో చేరితే జీతం రాక పోగా, తమ బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బులు దోపిడీకి గురవుతాయంటు న్నారు. ముఖ్యంగా సాంకేతికతలో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకున్న సైబర్ క్రిమినల్స్ వృద్ధులనే టార్గెట్ చేస్తారని, బాధితులు, ప్రజలు నిరం తరం జరిగే సైబర్ క్రైమ్స్ గురిచి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తాజాగా నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగి(57)ని వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో మోసం చేసి రూ.4లక్షలు దోచేశారు సైబర్ దొంగలు. సైబర్ క్రైమ్ పోలీసుల కథనం ప్రకారం, ఫేస్‌బుక్‌లో వర్క్‌ఫ్రమ్ హోమ్ పేరుతో వచ్చిన పోస్టును చూసిన బాధితుడు ఆ పోస్ట్‌లో ఉన్న లింకును తెరవగా, ఒక టెలిగ్రామ్ ఖాతాలోకి దారి తీసింది. అందులో పంపిన వీడియోలకు ఫీడ్ బ్యాక్ ఇచ్చి స్క్రీన్‌షాట్ పంపడమే అతడి విధుల్లో భాగమని టెలిగ్రామ్ గ్రూప్‌లో ఉన్న గుర్తు తెలియని వ్యక్తుల ముఠా నమ్మబలికింది. తొలుత బాధితుడికి చిన్న మొత్తాల్లో డబ్బులు పంపి నమ్మకం చొరగొన్న నిందితులు, తరువాత డబ్బు ఉపసంహరణకి చిక్కు పెట్టారు. బాధితుడు నగదు విత్‌డ్రా కొరకు అతని సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ లేదని మభ్యపెట్టి, అతడిని మరికొంత డబ్బు పంపమని కోరగా, రూ.4,42,600 పంపించిన బాధితుడు తాను మోస పోయినట్లు ఆలస్యంగా గ్రహించాడు.దీంతో నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్ర యించగా, ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అంతంత మాత్రంగా నీటి క్లోరినేషన్ ?

**హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త** మహా నగరానికి సురక్షిత తాగునీటి పరఫరాలో జలమండలి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. నీటి క్లోరినేషన్ నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు ప్రాణసంకటంగా పరిణమిస్తోంది. ప్రభుత్వం నీటి శుద్ధి చేసేందుకు క్లోరిన్ గ్యాస్‌పై రూ.కోట్లు వెచ్చిస్తున్నా.. ఆచరణ ఆమలు మేడి పండు చందంగా మారింది. మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి చివరి సర్వీస్ రిజర్వాయర్ వరకు క్లోరినేషన్ నిర్వహణ అంతంత మాత్రంగానే మారింది. ఫలితంగా నీటిలో తగిన మోతాదులో క్లోరిన్ మెయింటెన్ కాకుండానే సరఫరా కావడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నది నుంచి నీరు రిజర్వాయర్‌కు చేరే క్రమంలో మట్టి, ఇతరత్రా వ్యర్థాలు కలిసి వస్తుండటంతో ప్రతి పాయింట్‌కు నీటి శుద్ధి అవసరం ఉంటుంది. క్లోరినేషన్ సరిగా జరగకపోవడంతో రిజర్వాయర్ అడుగు భాగంలో పేరుకుపోయిన మట్టి బ్యాక్టీరియా, ఇకొలి వైరస్‌కు కారణమవుతున్నాయి. మరోవైపు రిజర్వాయర్లలో చేరిన మట్టి క్లోరిన్‌ను తినేస్తోంది. క్లోరినేషన్ చేయకుండా నీరు సరఫరా కావడంతో జనం వాంతులు, విరేచనాలు, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు గురికాక తప్పదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.



కృష్ణా, గోదావరి, మంజీరా, సింగూరు నదుల నుంచి తరలిస్తున్న జలాలపై మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ అంతంతగా తయారైంది. నదుల నుంచి మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల మీదుగా సర్వీస్ రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులకు నీరు సరఫరా అవుతోంది. మొదటి విడతగా వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాట్ (డబ్లూటీపీ) వద్ద, రెండో దశలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల (ఎంబీఆర్) వద్ద, చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ ప్రక్రియ జరగాల్సి ఉంది. కానీ సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేమితో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో నీటి సరఫరా క్లోరిన్ మెయింటెనెన్స్ ప్రశ్నార్థకంగా తయారైంది. రిజర్వాయర్ వద్ద క్లోరిన్ రెండు పీపీఎం (పార్ట్‌పర్ మిలియన్) మెయింటెన్ జరగాలి. నల్లా ద్వారా వినియోగదారుడికి నీరు చేరే సమయంలో ఖచ్చితంగా అందులో 0.5పీపీఎం క్లోరిన్ మెయింటెన్ కావాల్సి ఉండగా ఆచరణలో లేకుండా పోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నీటి సరఫరా సమయంలో క్లోరిన్ శాతంపై ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా.. సూక్ష్మక్రిములు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. రిజర్వాయర్‌లో నీటిలో క్లోరిన్ ప్రభావం తగ్గగానే తిరిగి కలిపితేనే ఆ నీటి నాణ్యత మెరుగుపడుతుంది. క్లోరిన్ శాతం నిర్దేశించిన దానికంటే తక్కువ ఉంటే ఆ నీరు సురక్షితం కానట్లే. క్లోరిన్ ప్రభావం లేని కారణంగా సూక్ష్మ క్రిములు వృద్ధి చెంది నీరు ప్రజా ఆరోగ్యానికి హానికరంగా మారే ప్రమాదం లేకపోలేదు. నీటి శాంపిల్ సర్వేలో మాత్రం పలు రిజర్వాయర్ పరిధిలో క్లోరిన్ మెయింటెన్ కావడంలేదని బహిర్గతం కావడం ఆందోళన కలిగిస్తోంది. కొన్నిసార్లు ఔట్‌లెట్ టాప్ వద్ద సైతం క్లోరిన్ నిల్‌గా ఉండటం నిర్వహణ తీరుకు అద్దం పడుతోంది.

సర్వీస్ రిజర్వాయర్‌లో లాగ్‌బుక్ నిర్వహణ మొక్కుబడిగా తయారైంది. కేవలం ప్రధాన పాయింట్ మినహా మిగతా పాయింట్లల్లో ఎప్పటికప్పుడు లాగ్‌బుక్‌లో నమోదు లేదు. వారానికో సారి నమోదు చేస్తున్నారనే ఆరోపణలూ లేకపోలేదు. నిబంధనల ప్రకారం ఎగువ నుంచి రిజర్వాయర్‌లోకి వచ్చి చేరే నీటి ప్రవాహంలో క్లోరిన్ శాతంతో పాటు దిగువ నీటిని విడుదల చేసే సమయంలో క్లోరిన్ శాతాన్ని లాగ్‌బక్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉంటుంది. సర్వీస్ రిజర్వాయర్ నుంచి లైన్‌లకు నీటిని సరఫరా జరిగే సమయంలో సైతం క్లోరిన్ శాతాన్ని లాగ్‌బుక్‌లో నమోదు చేయాలి. గంట గంటకూ నమోదు చేయాల్సి ఉండగా ఆచరణలో మాత్రం అమలు కావడంలేదని తెలుస్తోంది.

# క్షయ వ్యాధి వలయంలో బాలలు

## నగరంలో అత్యధికంగా నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త** క్షయ వ్యాధి బాలలను కబళిస్తోంది. గతంలో పెద్దవాళ్లకే ఈ వ్యాధి వస్తుందని భావించారు. కాని నేడు బాల్యంలోనే అత్యధిక అత్యధికంగా కేసులు నమోదవడం భయాందోళనలకు గురిచేస్తోంది. కేవలం హైదరాబాద్‌లోనే అత్యధికంగా 15శాతం మంది చిన్నారులు క్షయవ్యాధితో బాధపడుతున్నట్లు అధ్యయనంలో వెల్లడైంది. రాష్ట్రంలో క్షయవ్యాధి (టీబీ) మహమ్మారి బాల్యాన్ని కబళిస్తోంది. ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకుంటున్నా..ఏళ్లుగా పట్టిపీడిస్తున్న ఈ వ్యాధి సమూల నిర్మూలన సాధ్యం కావడంలేదు. పెద్దలు,పిల్లలు కలిపి ఏటా 60వేల మందికిపైగా టీవీ కోరల్లో చిక్కుకుంటున్నారు. 2023లో మొత్తం బాధితుల సంఖ్య సుమారు 64వేలకు చేరింది. వీరిలో సుమారు 8 శాతం మంది 15ఏళ్లలోపు వయసు. పిల్లలుండడం గమనార్హం. కాగా హైదరాబాద్ నగరంలో 15 శాతానికిపైగా పిల్లలు క్షయ బారినపడుతున్నారు. ఈ వ్యాధి బారిన పడ్డ బాలలు 2017లో 10 శాతం నమోదవడగా, 2024 జూలై నాటికి అది 8శాతానికి తగ్గినా..పూర్తి నివారణ ఇంకా సుదూరంగానే ఉంది. పరిపూర్ణ చికిత్స పొందినవారిలో దాదాపు 90శాతం మంది వ్యాధిని పూర్తిగా జయించారని గణాంకాలు చెబుతున్నాయి. అవగాహన లేమి కారణంగా ఏటా పిల్లలు, పెద్దలు కలిపి 2వేల మందికిపైగా క్షయ కారణంగా చనిపోతున్నారు. పెద్దలో సుమారు 3శాతం, పిల్లల్లో 1 శాతం మరణాలు సంభవిస్తున్నాయి. క్షయ వ్యాధి నివారణ కోసం శిశువు పుట్టిన 24 గంటల్లోపు క్షయను నివారించే బీసీజీ టీకా ఇస్తారు, లేదా పుట్టిన రెండేళ్ళలోపు ఎప్పుడైనా ఇప్పించవచ్చు. పుట్టే శిశువుల్లో దాదాపు 99శాతం మందికి బీసీజీ ఇస్తున్నట్లు అధికారిక గణాంకాలు చెబుతుండగా..క్షయ బాధిత బాలలు ఇంకా 8 శాతం ఉండడమేమిటన్నది ప్రశ్న. పిల్లలకు 10 నుంచి 12 ఏళ్ళు ఇచ్చేసరికి టీకా సమర్ధత తగ్గడం దీనికి ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. వ్యాధి బారిన పడుతున్న పిల్లల్లో 70శాతం మంది 12 నుంచి 15 ఏళ్ళ వయసు వారే. వ్యాధి సోకే పిల్లల్లో 3 నుంచి 5 శాతం మందికి మాత్రమే మందులు ఇవ్వగలుగుతున్నారు. ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులతో పాటు ఇళ్ల వద్ద కాన్పు జరిగినా, శిశువులకు ఖచ్చితంగా బీసీజీ టీకా అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. కాగా క్షయ వ్యాధి ఇంట్లో పెదలకు సోకితే జుట్టు, గోళ్ల మినహా అన్ని అవయవాలకూ సోకే అవకాశాలున్నాయి.

ఎక్కువగా ఊపిరితిత్తులు, ఎముకలు, పేగులు, మూత్రపిండలు, మెదడు, వెన్నె ముకకు సోకుతుంది. ఇంట్లో పెద్దవారిలో ఎవరికైనా క్షయ సోకితే, ఆ ఇంట్లో ఆరేళ్లలోపు పిల్లలందర్నీ పరీక్షిస్తారు. పెద్దల నుంచి వారికి సోక కుండా ఉండేందుకు ఇసోనియాజిడ్(ఐఎన్‌హెచ్) మాత్రలు ఇస్తారు. వాటిని ఆరు నెలల పాటు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం ఉందది. సుమారు 10 శాతం మంది పూర్తిస్థాయిలో మందులు వాడకపోవడంతో ప్రమాదకరంగా పరిణ మిస్తాందని నిపుణులు చెబుతున్నారు.

# దారి దోపిడీ చేస్తున్న ముఠా అరెస్టు

## - నలుగురి నిందితుల రిమాండ్

**మెహిదీపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్యాసింజర్‌లా నటించి దారి దోపిడికి పాల్పడుతున్న ఓ ముఠాను గుడిమల్కాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు వివరాలను కుల్సుం పురా ఏసీపీ మునావర్ అలీ, గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ బైరి రాజు కథనం ప్రకారం చిన్నానాటి స్నేహితులైన పవన్(21), దాస్ వంశీక్రిష్ణ(21), స్టీవెన్(21)తోపాటు బగ్గి సుజిల్‌కుమార్(17)లు గంజా యికి అలవాటుపడి పలు నేరాలకు పాల్పడుతుంటారు. ఈ క్రమంలో గత జూలై 28వ తేదీన పవన్, దాస్‌లు రేతిబౌలి పిల్లర్ నెంబర్ 35 సమీపంలో ఓ ఆటోను ఆపి తమకు ట్రైన్ టైం అయ్యిందని వెంటనే సికింద్రబాద్ రైల్వే స్టేషన్‌కు వెల్లాలని కోరడంతో అందుకు అంగీకరించిన ఆటో డ్రైవర్ ఇద్దరిని ఆటోలో ఎక్కించుకొని సికింద్రాబాద్‌కు వెల్లే క్రమంలో రాణిగంజ్‌కు చేరుకోగానే ఆటోని ఆపారు. అదే సమయంలో వీరి ఆటో వెనుక ఒక ఇన్నోవా కారు వచ్చి ఆగింది.

వెంటనే అందులో నుండి స్టీవెన్‌తో పాటు సుజిల్ కుమార్‌లు దిగి మొత్తం నలుగురు కలిపి ఆటో డ్రైవర్‌ను ఆటో నుండి తమ కారులోకి బలవంతంగా ఎక్కించుకొని తిరుమలగిరి వైపు ఉన్న ఓ ఖాళీ స్థలంలోకి తీసుకెల్లి అతని నుండి రూ.7,800 లాక్కొని చేతికిఉన్న రెండు వెండి ఉంగరాలు, మెడలోని వెండి చైన్‌తో పాటు ఆటో డ్రైవర్ ఫోన్‌లోని గూగుల్ పే నుండి మరో వెయ్యి రూపాయలు తీసుకున్నారు.

బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన పోలీసులు నింధితులు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసులోని పవన్, దాస్ వంశీక్రిష్ణ, సుజిల్ కుమార్‌లపై పలు కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. సమావేశంలో సబ్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషాతో పాటు సిబ్బంది ఉన్నారు.

# బోయినపల్లిలో కోడి పందాలు

## పోలీసుల అదుపులో నిందితులు

**హైదరాబాద్, ఆగస్టు11, ప్రభాతవార్త:** కోడి పందాలు నిర్వహించినందుకు 9 మంది అరెస్టయిన ఘటన బోయినపల్లి ప్రాంతంలో ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే, బోయిన పల్లిలోని వెస్లీ టీచర్స్ కాలనీ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ వద్ద కోడి పందాలు ఆడుతున్నట్లు స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందడంతో, ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పందెం రాయుళ్ళపై దాడులు చేశారు. ఈ క్రమంలో 9మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 3 కోడి పుంజులను, 7 సెల్‌ఫోన్లను, కోళ్ళ కాళ్ళకు కట్టే 24 కత్తులను, రూ.8,290 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నేడు బాలబాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరం


బాలబాలికలను సత్కరిస్తున్న సౌమ్యామిశ్రా

## -రాష్ట్ర జైళ్ళశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యామిశ్రా

**హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** నేడు బాలబాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని రాష్ట్ర జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యామిశ్రా అన్నారు. ఆదివారం జీవిఆర్ కరాటే అకాడమి అధినేత గోపాల్‌రెడ్డి నిర్వహణలో శిక్షణ పొంది బెంగుళూరులో జరిగిన షోటో ఖాన్ జాతీ కరాటే పోటీ లలో రాష్ట్రం నుంచి 19 మంది విద్యార్థులు పాల్గొనగా కట విభాగంలో 17 బంగారు పతకాలు, రెండు రజత పతకాలు, కుమితి విభాగంలో 18 బంగారు, 1 రజిత పతకం మొత్తం 34 బంగారు, 3 రజిత పతకాలు సాధించి చాంపియన్‌షిప్ కప్‌ను కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా కరాటే అద్భుతంగా ప్రతిభకన బర్చిన బాలబాలికలను సౌమ్యామిశ్ర అభినం దించి ప్రసంగించారు. బాలికలపై జరుగుతున్న సంఘటనలు దేశంలో ఇక రాకూడదని, మహిళలు, బాలికలు ఆత్మరక్షణ విద్య నేర్చుకోవడం ఎంతో మంచిదన్నారు. చిన్నారులు బాల్యం నుండే చదువుతో పాటు అన్నిరంగాల్లో ప్రావీణ్యం పొందాలని, ఆయా రంగాల్లో ప్రోత్సాహం పొందినప్పుడే వారిలో ఉన్న ప్రతిభ వెలికితీసినవాళ్ళవుతారన్నారు. ఇందుకు ప్రముఖ పాత్ర వహించవలసింది తల్లిదండ్రులేని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్ జి.ఎస్. గోపాల్‌రెడ్డి, నర్సింగరావు, కరీం, అమృతరెడ్డి గణ సంతోషిణిరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత, భక్తిభావంతోనే మానసిక ప్రశాంతత

## కసిరెడ్డి భాస్కరరెడ్డి

**శేరిలింగంపల్లి, అగస్టు 5 ప్రభాతవార్త :** అధ్యాత్మికత,భక్తిభావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప నల్లపోచమ్మ దేవాలయ ధర్తకర్త శివకుమార్ ఆద్వర్యంలో పూజలను, అన్నదాన సమారాధనలను నిర్వహించారు. ఇందులో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి నల్లపోచమ్మ ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. రాజీవ్‌గృహకల్ప భక్తులకు అన్నసమారాధన వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లపోచమ్మ అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపైనా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు యువకులు,మహిళలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

## బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ


ర్యాలీలో మాట్లాడుడుతున్న వేముల రామకృష్ణ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న ఫీజుల రియంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలు పెంచాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం విద్యానగర్‌లో పలువురు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్, మెడిసిన్, పిజి, డిగ్రీ విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు 7వేల కోట్లు పెండింగ్‌లో ఉండటంలతో కోర్సులు పూర్తయిన వారికి ఆయా విద్యా సంస్థలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని మొత్తం ఫీజులు కట్టాకే సర్టిఫికేట్లు ఇస్తామని అంటున్నాయన్నారు. రెండో సంవత్సరం, మూడోసంవత్సరం విద్యార్థులకూ ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఫీజులు కట్టకపోతే క్లాసులకు సైతం రానీయని పరిస్థితి నెలకొందన్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్లలో గ్రీన్ ఛానల్ పద్ధతిన మెస్ చార్జీలు చెల్లించాలన్నారు. 6 ఏళ్ల కింద నిర్ణయించిన ప్రకారమే ఇప్పటికీ చార్జీలు చెల్లిస్తున్నాని ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు మూడురెట్లు పెరగడంతో హాస్టల్ విద్యార్థులకు నాసీరకం ఆహారం పెడు తున్నారన్నారు. మెనూ పాటించడానికి డబ్బులు సరిపోవడంలేదని గుడ్లు, పండ్లు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికీ చాలా హాస్టళ్లు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయని వాటికి తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు అర్జున్, ప్రవీణ్, రుద్ర, అభి, చరణ్, వినయ్, తేజస్ పాల్గొన్నారు.

# పేదల పాలిట పెన్నిది 'ఉస్మానియా'

* నాటి అఫ్జల్‌గంజ్ ఆసుపత్రియే నేటి ఉస్మానియా ఆసుపత్రి *150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆసుపత్రి.. * ఎందరినో సమాజానికి వైద్యులను అందించిన హాస్పిటల్

**గోషామహల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో తన కంటూ ఉస్మానియా ఆసుపత్రి ప్రత్యేక స్థానాన్ని పొందింది. పేదల పాలిట ఉస్మానియా ఆసుపత్రి కల్పతరువుగా ఉంటూ ధర్మాసుపత్రుల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రుల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. రోజుకు వేలసంఖ్యలో రోగులు ఇక్కడికి చికిత్స నిమిత్తం వస్తుంటారు. 150 సంవత్సరాల ఘనమైన చరిత్ర కలిగిన ఆసుపత్రి అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో ఏర్పాటై రాష్ట్రంలోనే అతిపెద్ద టీచింగ్ ఆసుపత్రిగా పేరు గాంచింది. 1866 సంవత్సరం ననుంచి పేదరోగులకు వైద్యసేవలు అందిస్తోంది. మొదట ఈ ఆసుపత్రిని అఫ్జల్‌గంజ్ ఆసుపత్రిగా పిలిచేవారు. కాలక్రమేణా 'ఉస్మానియా ఆసుపత్రి'గా రూపాంతరం చెందింది. అప్పట్లో ఆసిఫ్‌జాహి పాలకులలో ఐదవవాడైనవాబ్ అఫ్జల్ ఉద్దీల్ హైదరాబాద్ రాజధానిగా చేసుకుని పాలించేవాడు. హైదరాబాద్ మెడికల్ స్కూల్ అప్పటికే పనిచేస్తుంది. ప్రజల అవసరాలకు సరిపోయే విధంగా మొదటి సాలార్ జాంగ్ తురాబ్ అలీఖాన్ అప్పట్లో ప్రధానిగా ఉండేవారు. ప్రజల అవసరాలు తీర్చడానికి మూసీనదికి ఉత్తరాననమరో హస్పటల్ నిర్మించాల్న ఆలోచన ఆయనకు కలిగింది. దీంతో ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రిఉన్న ప్రాంతంలో 1866లో నిర్మించారు. ప్రధానునఆసుపత్రికి అనుబంధంగా ఉండేది. అప్పట్లో గ్రీన్‌మార్కెట్ ఉండేది. 1908లో మూసీనదికి వచ్చిననవరదల్లో ఆసుపత్రి భవనం పూర్తిగా దెబ్బతింది. ఆ తర్వాత కొంతకాలానికి వాబ్ మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ దెబ్బతిన్న రెండంతస్తుల భవ నాన్ని పూర్తిగా తొలగించి ఆదే స్థలంలో నూతన భవనాన్ని నిర్మించడానికి సంకల్పించారు. మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా ఈ ప్రాజెక్టు కొంత కాలం ఆపివేశారు. యుద్ధం ముగిసిన అనంతరం 1920లో ఆసుపత్రి నిర్మాణం పనులు ప్రారంభమ య్యాయి. 1925లో భవననిర్మాణం పూర్తయింది. ఈననూతనన భవనంలోకి అఫ్జల్‌గంజ్ ఆసుపత్రికి తరలించారు. ఖాళీచేసినన భవనంలోకి అప్పట్లో ఉస్మానియా మెడికల్ కాలేజిని తీసుకొచ్చారు. ప్రస్తుతం వైభవంగా కనిపించే ఉస్మానియా మెడికల్ కాలేజి భవనానికి 1956లో అప్పట్లో ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు శంకుస్థాపన చేయగా 1962లో అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు 1963లో ఉస్మానియా ఆసుపత్రిలో సెంట్రలైజేషన్ డిపార్ట్‌మెంటునను ఏర్పాటు చేశారు. పేదలకు వైద్య సౌకర్యార్థం ఈ ఆసుపత్రిలో 1965లో బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు చేశారు. 1978లో నేత్రాలజీ విభాగాన్ని ప్రారం భించారు. 1986లో యూరాలజీ విభాగాన్ని ప్రారం భించారు. సుఖవ్యాధులు, ఎయిడ్స్‌రోగుల నిర్ధారణ చేయడానికి ప్రత్యేకంగా సెక్సువల్లీ ట్రాన్సీమిటెడ్ (డీసిజిఎస్) ఎస్టీడి నెలకొల్పారు. ప్రస్తుతం పాత మార్చురీకి అనుగుణంగా 2001లో కోటి 14లక్షల రూపాయలతో ఆధునాతన మార్చురీని ఏర్పాటు చేశారు. 1874 సంవత్సరంలో 47154 ఔట్ పేషంట్లు, ఇన్‌పేషంట్లుగా 15,133మంది రోగులు అప్పట్లో పరీక్షలు జరిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఏడాదికి 7 లక్షల మంది ఔట్ పేషెంట్‌లు, ఇన్‌పేషంట్‌లుగా లక్షమందికి వైద్య సేవలు చేస్తున్నారు. ఉస్మానియా అస్పత్రిలో 24 విభాగాలు పని చేస్తున్నాయి.

కాగా ఇష్టానుసారంగా ఆసుపత్రిలో విధులను నిర్వహిస్తున్న ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను గత ప్రభుత్వంపై ఉన్న కోపంతో బదిలీ చేసినట్లు జోరుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఏ ప్రభుత్వం ఉన్నా ఆసుపత్రిలో విధులను నిర్వహిస్తూ పేదలకు కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా వైద్యసేవలను అందిస్తామని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ పొఫెసర్లను మారుమూల గ్రామాలకు, జిల్లాలకు బదిలీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ఉస్మానియా ఆసుపత్రికి రోజు రోజుకు రోగుల తాకిగి పెరుగుతుంది. కాని వసతులు మాత్రం లేకుండా పోయాయి.

నాటినుంచి నేటివరకు దినదినాభివృద్ధి చెందుతున్న ఉస్మానియా జనరల్ ఆసుపృత్రి 38 ఎకరాల విశాలమైనఆవరణలో విస్తరించుకుంది. రోజు రోజుకు పెరుగుతున్న రోగుల వత్తిడిని తట్టుకునేందుకు ఎప్పటికప్పుడు ఉస్మానియా ఆసుపత్రి పరిధిని విస్తరిస్తోంది. ఓల్డ్‌బ్లాకుతోపాటు గోల్డెన్‌జూబ్లీ బ్లాకు ఖులీకుత్‌బ్‌షా డయాగ్నస్టిక్ సెంటర్, పేయింగ్ రూం, అధునాతనమైన నూతననమార్చురీ మెడికోలీగల్ ఏర్పాటు చేసి రోగులకు, మరణించిన వారికి సేవలు అందిస్తున్నారు. గోల్డెన్‌జూబ్లీ బ్లాకు ఔట్ పేషంట్‌లకు, ఎమర్జెన్సీ కేసులకు ఉపయోగపడుతుంది. ప్రస్తుతం పాత బిల్డింగ్ మూసివేసి ఐదు సంవత్సరాలు దాటిపోయింది. ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది. ఖులీకుత్‌బుషా దయాగ్నస్టిక్ సెంటర్‌లోనిమెథాలజీ, మైక్రోబయాలజీ, బయో కెమిస్ట్రీ, కార్డియోథెరసీన్,నన్యూరోసర్జరీ, అపరేషన్ వార్డ్, బ్లడ్‌బ్యాంకు, యాంజీయోగ్రీఫీ, ల్యాబ్, ఈకోరూం తదితర వార్డులలో వైద్యసేవలు అందిస్తున్నాయి. 1,168 పడకల సంఖ్యతో అసుపత్రిలో అన్ని హంగులతో అందుబాటులో ఉంచారు. అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ స్పెషలిస్ట్ హస్పిటల్‌గా ఉస్మానియా మెడికల్ కళాశాల విద్యార్థులకు అధునాతమైన విద్యా, పరిజ్ఞానాన్ని సకాలంలోఅందిస్తూ ఏటా అనేక మందిని డాక్టర్లను తీర్చిద్దితుంది. రాష్ట్రంలోనే అతిపెద్ద ధర్మాసుపత్రిగా పేరుపొందింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉస్మానియా అసుపత్రిలో నానాటికి, అనేక విభాగాలను పెంపొందించుకుంటూ పేద రోగులకు వైద్యసేవలను అందిస్తూ ముందుకు సాగుతోంది. రోజు రోజుకు కేసుల సంఖ్య పెరుగుతుండతో అందుకు అనుగుణంగా తగినచర్యలు తీసుకుని పరిస్థితిని చక్కదిద్దుతున్నారు. ప్రసుత్తం 24 విభాగాలతో వైద్య సేవలను అందిస్తున్నారు. ఇందులో జపనీస్ సెంటర్ ఇంటర్‌నేషనల్‌కో- ఆపరేటివ్ ఏజన్సీ(జైకా) సహకారంతో అత్యంత అధునిక పరికరాలను సమకూర్చుకొని పేద ప్రజలకు వైద్య సేవలనుఅందిస్తున్నారు. ఖులీ కుత్‌బుషా పేయింగ్ రూమ్‌లు, ఆధునిక టెలిఫోన్‌ఎక్చేంజ్, కార్డియాలజీ, ప్లాస్టిక్‌సర్జరీ, లిక్విడ్ అక్సిటిక్ ప్లాంట్‌లను, అక్యూట్ సర్జికల్ కేర్ యూనిట్, ఎయిర్‌కండిషన్,నన్యూరాలజీ, కార్డియాలజీ, థొరసికి నెప్రాలజీ,నన్యూరోసర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ప్రసుత్తం సూపర్‌స్పెషాలిటి వైద్యసేవలు అందిస్తున్నాయి.

# కాంగ్రెస్ ఓబిసి సెల్ స్టేట్ వైస్ చైర్మన్‌గా వేద ప్రకాశ్‌యాదవ్

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ స్టేట్ వైస్ చైర్మన్‌గా సికింద్రాబాద్ న్యూ బోయిగూడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎ.బి వేదప్రకాశ్ యాదవ్ నియమితులయ్యారు. ఈమేరకు ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబిసి చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ వేదప్రకాశ్‌కు నియామకపత్రం అందించారు. అలాగే ఆయన్ను కరీంనగర్, ప్రొఫెసర్ జయశంకర్ భూపాల్‌పల్లిజిల్లాలకు ఇంచార్జ్‌లకు నియమించారు. ఈసందర్భంగా వేదప్రకాశ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ అధినేత్రి సోనయాగాంధీ, రాహుల్‌గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునా ఖర్గేలతోపాటు సిఎం రేవంత్‌రెడ్డి ఇతర ఓబిసినాయకులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.